# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు : 12
PAGES




మంచిర్యాల రోడ్‌షోలో ప్రజలకు నమస్కరిస్తున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్ రావు, ఎంపీ వెంకటేశ్ నేతకాని, మాజీ ఎమ్మెల్యే అరవింద రెడ్డి

మంచిర్యాలలో నిర్వహించిన కేటీఆర్ రోడ్‌షోలో జైతెలంగాణ నినాదం చేస్తున్న ప్రజలు



# ఐటీ హాబ్ కావాల్నా.. పేకాట క్లబ్ కావాల్నా..

..2, 7లో

## సింగరేణి కారుణ్య నియామకాల వయసు 40 ఏండ్లకు పెంచుతాం..

- కాంగ్రెస్ హయాంలో ఎట్లున్న గోదావరి నది ఇప్పుడు ఎట్లైంది..
- మంచిర్యాల ప్రజలు మంచివాళ్లనే కోరుకుంటారు.. లంగలను, దొంగలను నమ్మరు..
- రెవెన్యూ డివిజన్‌గా ఉన్న మంచిర్యాలను జిల్లా చేసింది ముఖ్యమంత్రి కేసీఆరే..
- సింగరేణికి ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చింది మన ప్రియతమ నేతే..
- దివాకరన్నను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఐటీ హబ్ ఇచ్చే బాధ్యత నాది
- మంచిర్యాల నియోజకవర్గ రోడ్‌షోలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

''**మంచిర్యాల జిల్లా చాలా చైతన్యవంతమైన గడ్డ.** ఇక్కడి నా అక్కలు, అన్నలు, తమ్ముళ్లు, చెల్లెళ్లకు నేను చెప్పేది ఒక్కటే.. దివాకరన్న అడిగిన ఐటీ హబ్ కావాల్నా.. లేకపోతే పేకాట క్లబ్ కావాల్నా.. రైతుబంధు కావాల్నా.. రాబంధులు కావాల్నా.. ఒక్కసారి ఆలోచించి ఓటేయాలి..'' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కోరారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన రోడ్ షోలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. స్కీమ్‌లు కావాలంటే కారు గుర్తుకు ఓటేయండని, స్కామ్‌లు కావాలంటే ఆ సన్నాసి కాంగ్రెస్‌కు ఓటు వేయండన్నారు. రైతుబంధు కావాలంటే దివాకరన్నకు ఓటు వేయండి.. కాదనుకుంటే ఆ రాబంధులకు ఓటు వేయండని తెలిపారు. ఇందులో సిగ్గుపడే ముచ్చట ఏం లేదని.. మంచిర్యాలను ముంచేద్దామా.. ఎవ్వల చేతుల్లో పెడితే బాగుంటుందో నిర్ణయం తీసుకోవాలన్నారు. సింగరేణిలో ప్రతి హామీని నెరవేర్చింది.. రెవెన్యూ డివిజన్‌గా ఉన్న మంచిర్యాలను జిల్లా చేసింది ముఖ్యమంత్రి కేసీఆర్ కాదా ఆలోచించాలన్నారు. దివాకరన్నను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఐటీ హబ్ ఇచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. *- మంచిర్యాల, నవంబర్ 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

**కేసీఆర్ వచ్చాక** కారుణ్య నియామకాలు, వారసత్వ ఉద్యోగాలు ఇచ్చింది వాస్తవమా కాదా.. కారుణ్య నియామకాల వయస్సు 40 ఏండ్ల దాక పెంచాలని అడుగుతున్నారు. డిసెంబర్ 3వ తేదీన దివాకరన్నను గెలిపించండి.. తప్పకుండా ఆ పని చేసి చూపిస్తా.

**మంచిర్యాలకు** ఒక డిగ్రీ కాలేజీ కావాలంటే, జూనియర్ కాలేజీ కావాలంటే ధర్నాలు, రాస్తారోకోలు చేసిన రోజులు మర్చిపోవద్దు. 55 ఏండ్ల దరిద్రపు కాంగ్రెస్ పాలనలో డిగ్రీ కాలేజీ రాలేదు, జూనియర్ కాలేజీ రాలేదు. అట్లాంటి మంచిర్యాలకు ఇవాళ మెడికల్ కాలేజీ తెచ్చింది కేసీఆర్ కాదా.. మరి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెసోళ్లు ఓట్లు అడుగుతున్నరో చెప్పాలి.

**మన ఇంట్లో పెండ్లీడుకు** వచ్చిన ఆడపిల్లకు పెండ్లి చేయాలంటే ఎంత ఆలోచన చేస్తాం. ఇయ్యబోయే పిల్లగాడు లంగా, దొంగా.. సిగరేట్ తాగుతడా.. మందు కొడుతడా.. పత్తాలు ఆడుతడా.. అని చూస్తం.. మరీ మంచిర్యాలను ఎవరి చేతుల్లో పెడుతున్నమో ఆలోచించాలి. జాగ్రత్తగా, తొందర పడకుండా ఓటు వేయాలి.

**దివాకరన్న మీద గులిగినా,** అలిగినా.. గులుగుడు గులుగుడే.. మళ్లా ఓట్లు గుద్దుడు గుద్దుడే ఉండాలి. మనోళ్లను గెలిపించుకోవాలే తప్పా.. మన జుట్టు ఢిల్లీ పార్టీల చేతిలో పెట్టొద్దు.మంచిగా ఉన్న మంచిర్యాలను కాపాడుకోవాలే తప్పా, ఆగం చేసుకోవద్దు.

**- రోడ్ షోలో మంత్రి కేటీఆర్**

## 'కారుణ్యం' ఘనత కేసీఆర్‌దే..

కాంగ్రెస్ నష్టం చేస్తే..,
బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసింది

- డబ్బుతో రాజకీయం చేయాలని చూస్తే చిత్తుగా ఓడించాలి
- చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, విప్ సుమన్
- మందమర్రి ఏరియా కాసిపేట గనిపై గేట్ మీటింగ్
- పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య

..10లో



కాసిపేట గనిపై మాట్లాడుతున్న విప్ బాల్క సుమన్, చిత్రంలో ఎమ్మెల్యే చిన్నయ్య